# కథావేదిక

**మంచి కథల్ని మళ్లీ మళ్లీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

స్వాతికి మంచి కాలేజీలో సీటు వచ్చింది. అందరూ అభినందిస్తున్నారు. తను పడ్డ శ్రమకు ఫలితం దక్కిందని స్వాతి కూడా ఎంతో ఆనందంగా ఉంది. అప్పుడే స్కూలు పూర్తి చేసి కాలేజీలోకి అడుగుపెడుతున్న ఆ అమ్మాయి కళ్లల్లో కోటి ఆశలు, అనుకున్నది సాధించగలనన్న కొండంత విశ్వాసం కనిపిస్తున్నాయి.



-శశిసారది

# నేటి వాస్తవం

"చూడు నాన్నా... నేను బాగా చదువుకుని బికాం అయ్యాక సిఏ కూడా చేస్తాను'' ఆత్మవిశ్వాసంతో చెప్పింది.

ఇక స్వాతి తల్లి అనూరాధ తెలిసినవారందరికీ స్వీట్లు పంచింది.

"ఇదేమిటి! అప్పుడే స్వాతి చదువు పూర్తయి ఉద్యోగం వచ్చినట్లుగా ఉంది ఈవిడ సంబరం'' అనుకుంటూ మూతి విరిచారు చుట్టుపక్కల వాళ్లు.


కానీ స్వాతి తండ్రి రాజేంద్రకి మాత్రం మనసులో దిగులుగా ఉంది. ఇంట్లో వాళ్ల సంతోషంలో పాలు పంచుకోలేకపోతున్నాడు. ఫీజు కట్టి ఇంటికి చేరాడు.

కానీ మనసులో పరిపరి విధాల ఆలోచనలు. ఇప్పుడు ముందున్న కొండలాంటి సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో అతనికి అర్థం కావడం లేదు. అతనిది డబ్బు సమస్య కాదు, ఒక్కగానొక్క కూతురి కోసం ఎంతైనా ఖర్చు చేయగలడు. మరి ఏమిటి అతని సమస్య?



## నలుగురూ నలుగురే...!

బాలీవుడ్‌లో హీరో 'ఖాన్'లు చాలామంది వున్నా, ప్రధానంగా నలుగురు 'ఖాన్'లంటే అందరికీ క్రేజ్. ఆమీర్ ఖాన్, సల్మాన్‌ఖాన్, షారుఖ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్... ఈ నలుగురితోనూ నటించి హిట్లు సాధించానని గొప్పగా చెబుతుంది సొట్టబుగ్గల సుందరి ప్రీతీ జింటా. నలుగురూ తనకి మంచి కోస్టార్స్ అని తెగ పొగుడుతుంది.




స్వాతికి మంచి కాలేజీలో సీటు వచ్చింది. దానికి తండ్రిగా అతనికీ గర్వంగా ఉంది. కామర్స్ సబ్జెక్ట్సుకి అంతకుమించిన కాలేజీ లేదనీ, ఇతర రాష్ట్రాలలో కూడా ఎంతో పేరు వుంది. కానీ ఇంటి దగ్గర నుంచి ఆ కాలేజీకి కనీసం పాతికమైళ్ల దూరంలో వుంది.

రాజేంద్రవాళ్లు ఉండేది నగరం మధ్యలో. అతని ఆఫీసుకి, బజారుకి, రైల్వేస్టేషన్, బస్టాండు... అన్నీ ఒక ఐదారు కిలోమీటర్ల దూరంలో వున్నాయి.

అన్నింటికీ వీలుగా ఉంటుంది. ఇన్నాళ్లూ స్వాతి కూడా కాలనీలో ఉన్న స్కూల్లోనే చదివింది. మధ్యాహ్నం భోజనానికి కూడా ఇంటికి వచ్చి వెళ్లేది. స్నేహితులందరూ చుట్టుప్రక్కల వాళ్లే. మరి ఇప్పుడు ఇంటికి అంత దూరం స్వాతి వెళ్తుందే ఆలోచనతోనే రాజేంద్ర మనసులో భయం ఆవరించుకుంది.

చిన్న పిల్ల, పదిహేను ఇంకా నిండలేదు. ముక్కుపచ్చలారని అమాయకురాలు. ఆమె తన చుట్టూవున్న సురక్షా చక్రాన్ని వదిలి ఎప్పుడూ బయట ప్రపంచంలోకి అడుగుపెట్టలేదు.

ఇప్పుడు అంత దూరం...! ఆలోచిస్తున్నకొద్దీ సమస్య ఇంకా జటిలమవుతున్నట్లే ఉంది రాజేంద్రకు.

దీనికే అంత కంగారుపడాలా అనిపించవచ్చు. కానీ మన చుట్టూ ఉన్న పరిస్థితులను చూస్తుంటే రాజేంద్ర తండ్రి మనసు పడే ఆరాటం అర్థం చేసుకోవచ్చు.

ఎక్కడ చూసినా కిడ్నాప్‌లు, ప్రేమ పేరుతో మోసాలు, ప్రేమించమంటూ హత్యలు. ఇంటి దగ్గరనుంచి బయటకువెళ్లిన ఆడపిల్ల తిరిగి ఇంటికి చేరేవరకు తల్లిదండ్రుల గుండెలు అదురుతూనే వుంటాయి.

ఈ సమస్య పరిష్కారానికి రాజేంద్ర మెదడులో రకరకాల ఉపాయాలు స్ఫురించాయి. పోనీ ఆటో పెడితే? అమ్మో.. అంత దూరం.. మధ్యలో కొంతవరకు ఎవరూ సంచరించని ప్రదేశం ఉంది. ఏమో ఎవరికి ఎప్పుడు ఎలాంటి బుద్ధి పుడుతుందో ఎవరికి తెలుసు? ఎవరినీ నమ్మే రోజులు కావు. పోనీ స్కూటీ కొంటే?

స్వాతి కూడా సరదా పడుతోంది. ఈరోజుల్లో చాలామంది అమ్మాయిలు దానిమీదే కాలేజీలకి వెళ్తున్నారు. ఆ ఆలోచన రాగానే మళ్లీ రాజేంద్ర అంతర్‌నేత్రం కొన్ని దృశ్యాలు చూపించింది. ట్రాఫిక్‌లో అమ్మాయిలను ఏడిపించే కుర్రకారు, వెనుక నుంచి చున్నీలు లాగేవారు, రకరకాల కామెంట్స్ చేసేవారు... ఆ టెన్షన్ స్వాతి తట్టుకోగలదా? ఎందుకు తెలిసీ తెలిసీ కొరివితో తల గోక్కోవడం? శుభ్రంగా చదువుకోవాల్సిన టైమ్‌లో ఇలాంటి సమస్యలతో సతమతమైతే ఇక చదువెలా సాగుతుంది? ఈ ఆలోచన కూడా కొట్టి పారేసాడు.

ప్రకృతిలో ఏ జీవి అయినా సంతానం పెరిగేవరకు కంటికి రెప్పలా కాపాడుతుంది.

బిడ్డకు అన్నీ నేర్పించాకే బయట ప్రపంచంలోకి వదులుతుంది. అలాంటిది ఇంకా విడీవిడని మొగ్గ, రెక్కలు ఇంకా సరిగ్గా రాని పసిపిల్ల స్వాతిని ఈ జనారణ్యంలోకి ఎలా వదలాలి? పోనీ బస్‌పాస్ తీసుకుంటే? పిల్లలందరి మధ్యా రక్షణ వుంటుందా?

ఒక్కసారిగా రాజేంద్ర తండ్రి హృదయం 'బాబోయ్' అంది. స్కూళ్లు, కాలేజీలు వదిలి పెట్టినప్పుడు రష్ ఎలా వుంటుందో తనకి తెలియంది కాదు.

బస్ కిటకిటలాడుతూ ఉంటాయి. అలా బస్సులో వేళ్లాడి రెండు బస్సులు మారి, తోటకూర కాడలాగా వాడిపోయిన స్వాతి రూపం కళ్ల ముందు మెదిలింది.

అలసిపోయిన శరీరం చదువుకోవడానికి సహకరిస్తుందా? ఒక వారంరోజులు ఈ విషయమే తలబ్రద్దలయ్యేలా ఆలోచించాడు. లాభంలేదు. స్వాతి కాలేజీ తెరిచేలోపే ఏదో ఒక పరిష్కారం ఆలోచించాలి. అది తండ్రిగా తన బాధ్యత. పోనీ కాలేజీకి దగ్గరగా హాస్టల్లో పెడితే? ఆ ఆలోచన కూడా విరమించుకున్నాను.

అక్కడ సీనియర్స్ ఏడిపించడాలు, బాత్రూమ్ వాడడానికి క్యూలు, భోజనం పడకపోవడం, ఇలాంటి సమస్యలు ఉంటాయి. అయినా హాస్టల్లో మాత్రం పిల్లలకు భద్రత ఏది?

చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కంటే అలసు చేతులు కాలకుండా చూసుకోవడమే ఉత్తమం కదా. ఏ పరిష్కారం తోచక తనమీద తనకే కోపం వచ్చింది రాజేంద్రకు.

***

ఒకరోజు ఆఫీసుకు సెలవు పెట్టాడు. కానీ రోజూ వెళ్లే టైముకే ఇంట్లోంచి బయటకు వచ్చాడు.

స్వాతి కాలేజీ చుట్టుప్రక్కల తిరిగి ఇంటికి చేరాడు.

"అప్పుడే ఆఫీసు నుంచి వచ్చేసారా? ఒంట్లో బాగాలేదా?" అంటూ కంగారు పడుతున్న భార్యతో-

"బాగానే వున్నాను. కొంచెం కాఫీ పట్రా" అన్నాడు.

ఆవిడకి ఇంకా భయంగానే ఉంది. ఎప్పుడూ రాజేంద్ర ఇలా ఇంటికి త్వరగా రాలేదు.

తప్పకుండా ఏదో జరిగి వుంటుంది అనుకుంది.

కాఫీ అందిస్తూ "ఏదో జరిగింది. అది ఏమిటో చెప్పండి" అని అడిగింది.

"నువ్వు రేపటి నుంచి సామాన్లు సర్దాలి."

తలా తోకా లేని ఈ ఉపోద్ఘాతానికి అనూరాధ విస్తుపోయి "సామాన్లు సర్దడమేమిటి? ఏదైనా టూర్‌కి తీసుకెళ్తున్నారా? అయినా స్వాతి కాలేజీ తెరుస్తారు కదా. ఇప్పుడు ఎక్కడికి వెళ్తాం? ' మీరేం మాట్లాడుతున్నారో నాకేం అర్థం కావడంలేదు' అంటూ ప్రశ్నించింది.

"టూర్‌కి వెళ్లడంలేదు. ఇల్లు మారుతున్నాం. స్వాతి కాలేజీకి దగ్గరగా వున్న ఇల్లు చూసాను. అద్దె కొంచెం ఎక్కువైనా ఇల్లు బాగుంది. అడ్వాన్సు కూడా ఇచ్చేసాను" అన్నాడు.

"అదేంటి... నాతో ఒక్క మాట కూడా చెప్పకుండా."

"చెప్తే ఏమంటావు? ఈ ఇల్లు అన్నింటికీ దగ్గర, ఎప్పటినుంచో వుంటున్నాము అంటావు. అంతేకదా."

"అది కాదండీ మీకు ఆఫీసుకు చాలా దూరం అవుతుంది కదా"

"ఫర్వాలేదు. స్వాతి కోసం ఎంతైనా కష్టపడతాను. కానీ స్వాతి గురించి ఆలోచించు. అంత దూరం వెళ్లి వచ్చి చదువుకోగలదా?"

"నేను కూడా ఆ విషయం గురించి ఆలోచించాను. కానీ ఒక నెలరోజులు చూసిన తరువాత ఏ నిర్ణయమూ తీసుకోవచ్చు అనుకున్నాను. అసలు రేపటివరకూ ఎందుకు? ఇప్పుడే సామాన్లు సర్దడం మొదలుపెడతాను" అంటూ ఉత్సాహంగా లోపలకు వెళ్లింది.

ఎప్పటినుంచో ఆమె మనసులో మెదలుతున్న భయం సమసిపోయింది.

ఒక వారంరోజుల లోపే రాజేంద్ర కుటుంబం కొత్త ఇంట్లోకి మారిపోయారు.

***

ఒకరోజు ఆఫీసు నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చి నీరసంగా సోఫాలో కూర్చున్న తండ్రికి టీ అందిస్తూ

"థాంక్స్ నాన్నా ఇల్లు మార్చినందుకు. ఇప్పుడు నాకు చదువుకోవడానికి ఎక్కువ టైము ఉంది" అని సంబరంగా చెప్పింది స్వాతి.

కూతుర్ని పక్కన కూర్చోబెట్టుకుని తల నిమిరాడు. 'నువ్వు ఒక్క టైము గురించే ఆలోచించావు. నేను చాలా విషయాల గురించి ఆలోచించాను తల్లీ' అనుకున్నాడు మనసులో.

ఆ తండ్రి హృదయంలో మంచి నిర్ణయమే తీసుకున్నాననే తృప్తి వుంది. విద్యార్జనతో మెరుస్తున్న స్వాతి కళ్లు చూసి ఆయన అలసిపోయిన శరీరానికి కొత్త ఉత్సాహం వచ్చినట్లయింది.

★



## గడసరి ఇషా

ఇషా కొప్పీకర్‌కి 'జిమ్మీ నారంగ్' అనే ఓ హోటల్ వ్యాపారితో ఆల్రెడీ ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయిందని బాలీవుడ్‌లో చెవులు కొరుక్కుంటున్నారు. అయితే తన సినిమా కమిట్‌మెంట్లు పూర్తయేవరకూ రహస్యంగా వుండాలని తన పెళ్లి వార్తల్ని ఖండిస్తోంది ఇషా. ఎలాగూ నిశ్చితార్థం అయింది కాబట్టి షికార్లు చేయడానికేంటి అని ఇద్దరూ బయట కనిపిస్తుంటే ఈ వార్తలో నిజం లేదని బుకాయించడం ఏం బావుంటుంది చెప్పండి అని ముక్కున వేలేసుకుంటున్నారు సినీజనాలు.

